ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 30 : ప్రజలకు ఎల్లప్పుడు ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలని విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాంతీయ దవాఖాన డివిజన్‌లోని వైద్య సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వందశాతం లక్ష్యసాధన దిశగా పనిచేయాలని వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. గర్భిణులకు 12 వారాల్లోపే నమోదు చేసుకోవాలని, మూడు, నాల్గో పరీక్షలు తప్పనిసరిగా గైనకాలజిస్టు డాక్టర్‌చే చేయించాలన్నారు. 102 వాహన సేవలను గర్భిణుల కోసం విని యోగించుకు కోహాలన్నారు. ముఖ్యంగా రవాణా సౌకర్యం కష్టంగా ఉన్న చెంచు పెంటల్లోని గర్భిణులను ప్రసవ తేదీ కంటే 10రోజుల ముందుగా అచ్చంపేట ప్రాంతీయ దవాఖానకు తరలించి అడ్మిట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు లక్ష్మణ్, రవికుమార్, కృష్ణమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, డీపీవో రేణయ్య, క్లస్టర్‌సిబ్బంది, డీపీఎంలు మధుమోహన్, హెచ్‌ఈవో బిక్కు లాల్ ఉన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, డిసెంబర్ 30 : న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెంట్లవెల్లి ఎస్సై రామన్ గౌడ్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలే తప్ప ఇతరులకు హాని చేసేలా వేడుకలు జరుపుకోవద్దన్నారు. పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి రోడ్లపైకి వస్తే డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సాంకేతిక విద్యను పెంపొందించాలి

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న శిక్షకులు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 30 : ఐటీడీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్లెయిన్ ఏరియాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు పట్టణంలోని సాయిన గర్ ఆశ్రమ పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీటీ కంప్యూటర్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ఎంతో వివరణాత్మకంగా నిర్వహించామని గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందనసర్పే తెలిపారు. ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతికవిద్యను అందజేయడం ముఖ్యఉద్దేశమన్నారు. నేటితరం విద్యార్థులకు ఐటీవిద్య ఆవశ్యకతను మైండ్‌స్పార్ప్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విన్నూత కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఈఎ మేనేజర్ వికాస్‌ఒమర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అచ్చంపేట వాసులు

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 30 : తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అచ్చంపేట పట్టణానికి చెందిన సుధాకర్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా శకుంతల సోమవారం హయత్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యుడు ఆనంద భాస్కర్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీర మోహన్ హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వీరు మాట్లాడుతూ చేనేత అమ్మకాలకు, నేత కుటుంబ సభ్యుల అభివృద్ధికి కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. తమ ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 30 : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు రాగా కలెక్టర్ ఫిర్యాదుదారులతో సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలను అందజేశారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ బదావత్ సంతోష్ తన చాంబర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్‌కుమార్, తపస్ జిల్లా అధ్యక్షుడు రాజా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

ఎస్సీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏడు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికై ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు సూచించారు. న్యాయం చేయాలంటూ 3 ఫిర్యాదులు, భూమి పంచాయతీకి సంబంధించిన 4 ఫిర్యాదులు అందాయి.

కాంప్లెక్స్ ఎరువులు వాడాలి

- జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 30 : డీఏపీ ఎరువుల బదులు కాంప్లెక్స్ ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లోని అసోసియేషన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ ఎరువులు ఉదాహరణకు 20.20.013, 13.0.45, 19.19.19 వంటి వాటిని వాడాలని ఫర్టిలైజర్స్ దుకాణాదారులకు సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య, ఉప్పునుంతల అధికారి రమేశ్, బల్మూర్ అధికారి నరేశ్, అమ్రాబాద్, అధికారులు, ఫర్టిలైజర్స్ డీలర్స్ పాల్గొన్నారు.

పాఠశాలలో డీఆర్డీవో పరిశీలన

తిమ్మాజిపేట, డిసెంబర్ 30 : తిమ్మాజిపేట మండలం గుమ్మకొండలో డిఎంఎఫ్‌టీ నిధులు రూ. 50 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని డీఆర్‌డీవో ఓబులేషు సోమవారం పరిశీలించారు.భవనం నిర్మాణం అంత పూర్తి అయ్యిందా, పనులను మిగిలిపోయాన్నది ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిబంధనల ప్రకారం అన్ని పూర్తిగా తనిఖీ చేసి, రికార్డు నమోదు చేయాలని పీఆర్ ఏఈని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మిదేవి, ఏపీవో సత్యనారాయణ ఉన్నారు.

అందుబాటులో పెసర విత్తనాలు

బిజినేపల్లి, డిసెంబర్ 30: మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. డబ్ల్యూజీజీ 42 విత్తన రకం కిలో 140 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. 6కిలోల విత్తన సంచి 840 విక్రయించడం జరుగుతుందని, కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని సూచించారు.

సమస్యలు పరిష్కారానికే ప్రజావాణి

చారకొండ, డిసెంబర్ 30: మండలంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులకు పంపించి వెంటనే పరిష్కరిస్తామని తాసీల్దార్ సునీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. అదేవిధంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి అధికారులు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ విద్యాధరి రెడ్డి, వీఎల్‌వో షేక్‌మహబూబ్, హెచ్‌ఈవో నారాయణచారి, శ్రీను పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్

మాట్లాడుతున్న జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 30 : ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు 21 రోజులుగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలను ఇంజినీర్లుగా, డాక్టర్లుగా మేధావులుగా అత్యున్నతమైన టువంటి స్థాయిలో భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న టువంటి వీరికి రెగ్యులరైజేషన్ లేక పోవడం అనేటువంటిది సరైనది కాదన్నారు. వీరికి రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ అమలు చేసి ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఎం ఇచ్చిన హామీకి అనుగుణంగా వీరిని రెగ్యులరైజ్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు మహ్మూద్, పరశురాములు, రామస్వామి, ఎల్లమ్మ, లక్ష్మి, అలివేల పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం కేరాములు అయ్యప్పమాల వేసుకున్న 8వ తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నేపంతో విధి నిర్వహణలో ఉన్న జీహెచ్‌ఎంపై 50మంది మతోన్మాద దుండగులు దాడి చేసి కులం పేరుతో దూషించారన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. తక్షణమే పాఠశాల విధుల్లో ఉన్న ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, జిల్లా కోశాధికారి అశోక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీను, నాగపూర్ మధు, శివరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, అధ్యక్షుడు సయ్యద్, భాను, చందు పాల్గొన్నారు.

హోంమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలి

- ఆయా గ్రామాల్లో అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం

వంగూరులో నిరసన చేస్తున్న సీపీఎం నేతలు

కోడేరు/కొల్లాపూర్ రూరల్/పెంట్లవెల్లి/పెద్దకొత్తపల్లి/వంగూరు/నాగర్‌కర్నూల్‌టౌన్/తాడూరు, డిసెంబర్ 30 : రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసు కోహాలని సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం సోమవారం సీపీఎ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమిత్‌షా కేంద్ర హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అంబేద్కర్‌ను ఉద్దేశించి కించపరిచే విధంగా మాట్లాడే మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానా పర్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపన చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దుచే యాలని బీజేపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు తెలుపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో బీజేపీ ఉందని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి దశరథం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వంగూరు, తాడూరు మండల కేంద్రాల్లో సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నాగర్‌కర్నూల్‌లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా వెంటనే హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రవి, వెంకటయ్య, మాలిక్, చెన్నయ్య, నాగన్న గౌడ్, శివశంకర్, సలీం, రాజు, వెంకటస్వామి, మల్లేశ్, హనుమంతు, గోపాల్, తిమ్మస్వామి, గోవిందమ్మ, సురేశ్, మహబూబ్, రాజు, కురుమయ్య, ఖాదర్, గోవింద్, మల్లయ్య, వెంకటయ్య, రాముడు, బాలీశ్వరమ్మ, లక్ష్మి, చంద్ర కళ, గౌరమ్మ, సీపీఎం నాయకులు వెంకటయ్య, సత్యనారాయణ, గౌరయ్య, రైతులు యాదయ్య, వెంకటయ్య, యాదగిరావు, కృష్ణయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, తారాసింగ్, జిల్లా నాయకులు మధు, యాదయ్య, సత్యనారాయణ, శివరాం పాల్గొన్నారు.

మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

కొల్లాపూర్ సాంఘిక శాస్త్రం ప్రతిభా పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 30 : సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలం కేంద్రంలో విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఇమాన్యుయేల్, యోగా గురువు అర్జున్ గౌడ్, పోటీలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు రూ.1116లు ఆర్థిక సాయం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 30 : తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షను నిర్వహించారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. తెలుగు మీడియంలో వెంకటేశ్, శివప్రసాద్, కార్తీక్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందగా, ఇంగ్లీష్ మీడియంలో శివకుమార్, శ్రావ్య శ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వారికి ఎంఈవో సత్యనారాయణశేట్టి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మినుము పంటల సస్యరక్షణకు చర్యలు చేపట్టాలి

మినుముపంటను పరిశీలిస్తున్న ఏఈవో భరత్‌కుమార్

లింగాల, డిసెంబర్ 30 : మండలంలోని రాయవరం శివారులో సాగు చేసిన మినుము, వేరుశగ పంటలను సోమవారం ఏఈవో భరత్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ దృష్ట్యా మినుము పంటలకు బూడిద తెగుళ్లు ఆశించి నష్ట పరుస్తుందన్నారు. తెగుళ్ల నివారణకు టిపోనాట్ మితేల్ ఎకరాకు 200గ్రాములు లేదా కార్బాండజిం 200 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోహాలని సూచించారు. అదేవిధంగా దోమల నివారణకు అస్టా మిఫ్రెడ్ 100 గ్రాములు ఎకరాకు, పూతకు పాన్ టాక్ ప్లస్ 100 మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా వేరుశగ పంటకు తిక్కాకు, మచ్చతెగుళ్లు ఉధృతి ఎక్కువగా ఉన్నందున క్లోరో తాలోయున ఎకరాకు 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. విత్తనాలు విత్తిన 45 రోజులకు ఊడలు దిగే సమయంలో జిప్సం ఎకరాకు 4 బస్తాల 200 కిలోల చల్లుకుంటే అధిక దిగుబడి వస్తుందన్నారు.

విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

తాడూరు, డిసెంబర్ 30 : మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో బ్రహ్మాచారి అన్నారు. సోమవారం మండలంలోని సిర్సవాడ, పాపగల్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, నర్సరీలు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే విషయంలో అలసత్వం వహించవద్దన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ సిబ్బంది

ఉప్పునుంతల, డిసెంబర్ 30 : గ్రామపంచాయతీ సిబ్బందిందరిని పర్మినెంట్ చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో మోహన్‌లాల్‌కు సీఐటీయూ ఆధ్వర్యం లో సిబ్బంది వినతిపత్రం అందజేశారు. బకాయివేతనాలు చెల్లించాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. 2వ పీఆర్సీ పరిధిలోకి సిబ్బందిని తీసుకోవాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు, పంచాయతీ సిబ్బంది రమాదేవి, జయమ్మ, వెంకటయ్య, రవి, వెంకటస్వామి, పద్మ, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర

తిమ్మాజిపేట, డిసెంబర్ 30 : బాపు బాటలో సత్య శోధన యాత్ర పేరుతో ఉమ్మడి జిల్లా మాజీ డీఈవో విజయకుమార్ చెపట్టిన పాద యాత్ర 90వ రోజు మండలలంలోని మారేపల్లి గ్రామానికి చేరుకున్నది. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు గాంధి భోదనలు ఆయన వివరించారు. సత్యం, అహింస, శాంతిని జీవితంలో ఆచరించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌రావు, ఇబ్రహీం, నటరాజు, సుచరిత పాల్గొన్నారు.

మోడల్‌హౌస్ పరిశీలన

ఉప్పునుంతల, డిసెంబర్ 30 : మండల కేంద్రంలో మోడల్‌హౌస్‌ను సోమవారం హౌసింగ్ డీఈఈ ఆనం రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. త్వరితగతిన నిర్మాణ పనులు జరుగుతుండడంతో గుత్తేదారుడిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో అనంతా రెడ్డి, వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రతన్‌సింగ్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

బల్మూరు, డిసెంబర్ 30 : గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలం ఇవ్వాలని సీపీఎం నాయకులు సోమవారం తాసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 26లో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు కార్యక్రమంలో శంకర్‌నాయక్ ఉన్నారు.

డ్రంక్ డ్రైవ్‌లో జైలు శిక్ష...

కల్వకుర్తి రూరల్, డిసెంబర్30 : పట్టణంలో కల్వకుర్తి పోలీసులు నిర్వహించిన డ్రంక్‌డ్రైవ్‌లో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షను కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి కావ్య విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి సోమవారం తెలిపారు. ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య కల్వకుర్తిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ డ్రైవ్‌లో అతడికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి/ఊర్కొండ, డిసెంబర్ 30 : కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులోని అంబేద్కర్ కాలనీకి చెందిన జంగయ్య కుటుంబాన్ని సోమవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. అనారోగ్యంతో జంగయ్య చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. జంగయ్య భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా ఊర్కొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కానుగుల వెంకటయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా ఈ విషయం నాగర్‌కర్నూల్ జిల్లా కరాటే కబడ్డీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కల్వకుర్తి వైస్‌చైర్మన్ షాహెద్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, నారాయణమూర్తి, బాలరాజు, శేఖర్, నాగార్జున, అరుణ్, నాగరాజు, రాఖీ, గనీ, బుచ్చయ్య, సుందర్ రెడ్డి, దుబ్బరాములు, దుబ్బ చిన్న, రమేశ్, యాదయ్య ఉన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

బిజినేపల్లి, డిసెంబర్ 30: మండలంలోని పాలెంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి సోమవారం విద్యుత్, రెవెన్యూ శాఖాధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థానిక పారిశ్రామిక వాడలో స్థలాన్ని కేటాయించగా ఈఎర్ డీఈకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని పాలెం ఫీడర్‌కు ఎక్కువ గ్రామాల